# కథ మారింది [కథ]

★

* రచన: శ్రీ మంతెన సూర్యనారాయణరాజు *



(రచయిత)

'బావోయ్! శ్రీదేవి ప్రధాన మంత్రయ్యిందని నాకు రాత్రి కలొచ్చింది.'

'ఏడిశావ్...నీ ముఖం!'

'అమ్మమ్మ! నా మాటంత తేలిగ్గా తీసిపారేయ్ బోకు. ఆ మాటకొత్తే ఎన్టీ రామారావు మన రాష్ట్రానికి ముఖ్య మంత్రి కాలేదేంటి?'

'ఆఁ ... అయినా ఆ రోజులు వేరు. ఎప్పుడో నూటికీ, కోటికీ అక్కడక్కడ కొన్ని అలా జరుగుతుంటుంటాయి.'

'మరైతే మనముండే మద్రాసు రాష్ట్రానికి ఎం. జి. అర్. ముఖ్య మంత్రి కాలే! రోనాల్డు రీగన్ అమెరికా జధ్యక్షుడు కాలే! మవ్వు నా మాట తీసేత్తన్నావు గాని...'

'ఊరుకోరా బామ్మర్దీ! ఈ మాట గాని అవిడకి తెలిత్తే తను పుచ్చుకునే సినిమా పారితోసికం మరింత పెంచేత్తది. ఉప్పుడంటే అన్నావు గానీ ఆ మాట నలుగురూ వున్నప్పుడు అనకెహె. ఎదవది ఈ సిన్మా పెపంచకంలో గాలి కన్నా వేగంగా నీలి వార్త యాపించి పోతది...' అన్నాడు నిర్మాత నిత్యానందరావు.

'అ మాటా నిజమేలే బావోయ్!' అన్నాడు సహాయ నిర్మాత నిత్యానందం బావమరిది సత్యానందం.

ఈలోగా ఫోనొచ్చింది. నిత్యానందం ఎత్తి 'అలో ఎవరండే! మీరా డైరెక్టరుగారూ! ఎక్కణ్ణుంచండా! ఓటల్ పాంగ్రోవా! ఏంటా కత. మా బామ్మర్ది సత్యానందం డబ్బు దీసుకుని ఇయ్యాలె వచ్చాడు. మీరు 'ఓకే' అంటే కథా కమామీషు గురించి డిస్కసన్ మొదలెట్టేద్దాం. సాయంకాలం ఇక్కడి కొత్తారా? సరే, అయితే నాలుగ్గంటలకల్లా మీ ఇంటికి కారు పంపిత్తాను. అన్నట్టు ఈ ముక్కిన్నారా? ఏటంటారా? అదే మన మొదటి సిన్మాలో ఈరోయిన్ శ్రీదేవి పెదానమంత్రి అయినట్టుగా మా బామ్మర్దికి కలొచ్చిందంట! హ-హ-హ-హా... బలే, ఆ మాట అవిడక్కూడా పోనుసేసి సెప్పేయమంటారా? మీది మరీ సోద్దెమండా! ఇప్పుడెక్కడుం దావిడ? ఓహో బొంబాయిలోనా? వచ్చేసేకా సెప్పొచ్చులెండి. కొత్త ఇసయాలేముంటాయి, మామూలే! మంచిది... అలాగే!' అంటూ పెట్టేశాడు.

సత్యానందం తన బావగారితో 'ఎవరితోటీ సెప్పొద్దని సెప్పి డైరెక్టరుతో ఎందుకు సెప్పినట్టు నువ్వు? ఆడసలే పసిరిగుడ్లు పాపాలభైరవుడు. ఇప్పుడెవరి పిక్చర్ డైరెక్టు సేత్తున్నాడు?'

'స్కైలేబ్ ప్రొడక్షన్స్ అని ఒక నూతన సంస్థంట్లే! మన ఇసినా దానిదే కథ కూడా! ఆ కంపెనీ ప్రొడ్యూసర్ కూడా మొన్నటిదాకా సీకాకుళంలో సింతపండేపారం సేసి బాగా డబ్బు గడించి, సిన్మా తీద్దామని యిక్కడి కొచ్చాడంట. ఈడి పేరెవరో

పాండీబజార్లో సెప్పినట్టువ్వారు. అంతే! ఆడికీడు బంక జలగలా అంటుకు పోయాడు.'

'మొత్తానికి మన ఇసినాదం గడుసుపిండమే బాబోయ్! ఆడిని మందులో ముంచి, సీకుతా నంజుకుని, ఏ జూనియరార్టిస్టునో తగిలించేసి సగం డబ్బు గుంజేత్తాడు అనుమానం లేదు.'

'అ...నీ మొఖం! సింతపండేపారం సేసేవోడుకి డబ్బుంటే మా పేణం. ఈడికి తగ్గావోడే ఆడూ అయ్యుంటాడు. ఎందుకు-సాయంత్రం నాలుగ్గంటలకు మన సిత్రకథ తాలూకు సిటింగుది కదా! అప్పుడు నువ్వు సూత్తుండగానే ఆడి కథంతా ఇసినాదంకు కక్కించేయనూ!'

'భలేవాడివి బావా! సూద్దాం ఆడి ముచ్చటా... నేనలా శేఠ్ దగ్గర కెళ్ళొస్తా! కారు తీసుకు నెల్తా! బేగ వచ్చేత్తాన్లే! అన్నట్టు ఆడినెంత అప్పు ఆడి నావు?'

'రెండు లచ్చలు.'

'సరిపోతుందంటావా?'

'సాలకపోతే అప్పుడు సూసుకోవచ్చులే!'

'అయితే నే నెల్లొత్తా.'

'ఎంట నొచ్చేయ్.'

నిత్యానందం దగ్గర సత్యానందం కారు తాళాలు తీసుకుని, తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళిపోయాడు.

* * *

'అయ్యా! నిత్యానందరావుగారూ! అదండీ ఆ ప్రొడ్యూసర్‌గారి విషయం.'

'బావుందండీ! మా బలేపోష్టే పట్టారు మొత్తానికి మీరేటెంత సెప్పారు?'

'మీకా సందేహం వస్తుందని నాకు తెలుసు. మీరిచ్చే దాని మీద మరో పది వేలు. నీట్‌గా తీసి పెడతానంటే వర్కింగ్ పార్టనర్ షిప్‌గా పది పైసల వాటా కూడా యిస్తానన్నాడు' అన్నాడు డైరెక్టర్ విశ్వనాథం.

'ఓరీడసాధ్యం కూల...సింతపండేపారం సేసి

"కథాంజలి" దీపావళి సంచికకు మా హృదయ పూర్వకమైన శుభాకాంక్షలు!




నోవెల్ వజ్రములు
నగలను అలంకరించుటకు
విశిష్టతకు ప్రసిద్ధి చెందినది.
అన్ని విధములైన కలర్ కమలములూ
మా వద్ద దొరకును.
మా వజ్రములకు గ్యారంటీ యివ్వబడును.

—: వివరములకు :—

Phone No. 27468

**NOVEL DIAMOND WORKS**

7-A 2, North Sowrastra Street : : TIRUCHIRAPALLI-620 008.

సాలా సంపాదించి వుండాలే! మాకు లేని తెలివి తేటలు అతగాడికి సాలా వున్నట్టున్నాయే?'

'ఆస్తి దాదాపు ఏభై లక్షలుంటుందటండీ!... శ్రీకాకుళంలో ఒక రైస్ మిల్లు, ఒక సినిమా హాలు కూడా వుండటమే కాకుండా, వందెకరాల జీడి మామిడి తోటుందట. విశాఖపట్నంలో కూడా ఒక మేడుందట.'

'అయితే కోటీశ్వరుడినే పట్టావయ్యా మహాత్మా! ఇక సూడక్కర్లేదు పో. ఈ దెబ్బతో నీ కూతురు పెళ్ళవడం ఖాయం. నువ్వు కూడా మన గోపాల్ అపార్టుమెంట్సులో ఒక ఫ్లాట్ తిసుకోవడం తప్పదు. కొత్తంత మంచి స్టోరీ వ్రాసి, బాగా తిసి సొమ్ము య్యేలా సూడు. ఇంతకీ ఏం పేరు పెట్టబోతున్నారు?' అంటూ అడిగాడు నిత్యానందరావు

'ప్రధాన మంత్రి.'

'నీ ఇల్లు బంగారంగాను. అదేంటయ్యా...మా బామ్మర్ది సత్యానందానికొచ్చిన కల గదయ్యా అది! నీతో పెద్ద సిక్కొచ్చి పడిందే! అదేదో వాగాడని అది నీకు సెప్పితే అప్పుడే సినిమా తీసేత్తన్నావా? ఇదిగో నావి సానా తిక్కబుద్ధి. అదిసేత నీ మీద కథ నాదని నష్టపరిహారం దాకా వేయిస్తా.'

'వేయించుకోండి. నేనేం మీ బావమరిది దగ్గర లిఖితపూర్వకమైన హామీ యిచ్చి, తీసుకోలేదుగా! వట్టి పుణ్యంగా నా మీద కేసు మోపినందుకు మీ బావమరిది మీద లక్ష రూపాయలకు పరువునష్టం దావా వేస్తాను. అర్థమయిందాండి?' అన్నాడు విశ్వనాథం.

'ఛస్ ... తమాషాకన్నాను లెండీ! అంతలోనే ఉడుక్కుంటే ఎట్టా?' అంటూ నవ్వేసాడు నిత్యానందం.

Phone : Off : 24010 Resi : 25010




CHTRALAYA BANIAN COMPANY

No. 9, M. R. NAGAR, K. N. P. COLONY, DHARAPURAM ROAD,

TIRUPUR - 638 608.

'నేనూ సరదాకే అన్నాను గానీ, మిమ్మల్ని వదులుతుని వున్న కూట్లో దుమ్మేసుకో గలనా చెప్పండి?' అన్నాడు విశ్వనాథం.

'ఇంతకీ హీరోయిన్ ఎవరండి?'

'ఎవరో ఎందుకు - మన శ్రీదేవిగారే!'

'ఆఁ!' అంటూ కుర్చీలో వెనక్కి వాలిపోయాడు నిత్యానందరావు.

'ఆయన వచ్చిం దగ్గర్నుంచీ ఒకటనేననుకోండి. ఎంత డబ్బయినా ఫర్వాలేదు. శ్రీదేవిని హీరోయిన్‌గా బుక్ చెయ్యమని పట్టుబట్టాడు. బోంబే కాల్ బుక్ చేసి మాట్లాడాను. షూటింగ్ డేటు వచ్చాక చూద్దామని చెప్పి పూజ కేర్పాటు చేయించమండి. ఆమె చేతే క్లాప్ కూడా కొట్టేస్తున్నాను. వాహినీ రెండవ ఫ్లోర్‌లో పూజా కార్యక్రమం ఏర్పాటు చేయించాను.'

'అయితే మన పిచ్చరు మాటేంటి?'

'మీ పిక్చర్ కిచ్చిన కాల్షీట్సు కింకా పదిహేను రోజులు వ్యవధి వుందికదా! ఈ పదిహేను రోజుల్లో ఆ పిక్చర్ ఇండోర్‌లో అయినంతవరకూ కొట్టేస్తాం! సగం పూర్తయితే ఆ తర్వాతది మీ పిక్చర్ అయిన షూటింగ్ చేసుకుంటాం.'

'బాగుందండీ'

సత్యానందం అప్పుడే ఆఫీసులోకొస్తూ కనిపించాడు విశ్వనాథం ప్రేమతో.

'నమస్కారం సత్యానందంగారూ!' అన్నాడు.

'అయ్ బాబోయ్... డైరెక్టరుగారూ! ఏంటండోయ్ నామీదింత ప్రేమ పుట్టుకొచ్చిందీ మధ్య.'

'అబ్బే... వేరేవిముంటుందండీ! మాకథకి మంచి ప్లానిచ్చింది మీరే కదండీ!"

'అంటే?'

'అదేరా బామ్మర్దీ! రాత్రి కల్లో శ్రీదేవి ప్రధాన మంత్రి అయినట్టు కలొచ్చిందన్నావుగా...అందుకని ఆమెనే హీరోయిన్‌గా పెట్టి "ప్రధాన మంత్రి" సిన్మా తీసేస్తున్నారు మన డైరెక్టరుగారు.'

'అయితే, కథ నాదని మీరు ఆ పిక్చర్లో ఎట్టుకోవాల్సిందే! అన్నట్టు శ్రీదేవిని కూడా సివర్లో విలన్ చేత గాని, ఆమె బాడీగార్డులు చేతగాని సెక్యూరిటీ గార్డు చేత గాని పంపినట్టుసూ పెడతారా?'

'మీ రనుకున్నట్టేమీ వుండదండి. ఆమె తన పి. ఏ. ను ప్రేమించి ఒక రాత్రికి రాత్రి లండన్ పారిపోతుంది. ఆ తర్వాత రెవెన్యూ మంత్రి ఆ పదవి మీద కన్నేసి ఉన్న కారణంగా ప్రకటించుకుంటాడు. ఎలా వుందంటారు?'

"మామూలే వుందండీ మీ ఐడియా...పాటలెన్ని డతారూ?'

'అయిదు పాట లుంటాయండీ! అన్నీ మన రామ్మూర్తిగారే వ్రాస్తున్నారు. ఇక మాట లంటారా- మా మిసెస్ శ్రీరంగలక్ష్మి వ్రాస్తోంది. మిగిలిన వారంతా మన యూనిట్‌లో పని చేసి నవాళ్ళే!'

'అమ్మయ్య...ఈ పిక్చర్‌తో మీ దైద్రం అంతా తీరిపోతుంది అన్నట్టు దీనిని మీరు సెప్పినట్టుగా తీస్తే సెన్సారోళ్ళు అంగీకరించని నా అనుమానం.'

'దానిదేముంది లెద్దురూ! ఎలక్షన్లముందు రిలీజ్ చేస్తే చాలు కలక్షన్లకు లోటుండదు. పైగా జిల్లాల వారిగా కొనుగోలుదార్లుండనే వున్నారుగా - అందులో శ్రీదేవి కూడా మార్కెట్టు చేసుకోవడం పెద్ద కష్టం కాదని నా అభిప్రాయం.'

'అభిప్రాయం బాగానే వుంది. అన్నీ సవ్యంగా జరగాలి కదా!'

అప్పుడే తమ ఆఫీసు ముందు కారు దిగిన డైరెక్టరు విశ్వనాథాన్ని చూసి నిత్యానందరావు 'అదేంటండీ ఇయ్యాల వాహినీలో పూజ వుండన్నారు. ఇంకా మేము వద్దామనుకుంటున్నాము. ఇలా ఊడి పడ్డారేమిటి?' అన్నాడు.

'అంతా నా ఖర్మనుకోండి. రాత్రి ఆమె దగ్గర్నుంచీ ఫోనొస్తే వాళ్ళింటికెళ్ళాను. నిన్న సాయంకాలం ఫ్లైట్లో వచ్చిందట. కథ చెప్పుతుంది. చెప్పాక

'అమ్మో! నా వల్ల కాదు. సారీ! మీరు మరోలా అనుకోవద్దు. ఇప్పు డిప్పుడే నాలుగు భాషల్లోనూ పేరు తెచ్చుకుంటున్నాను. మరెవరైనా పెట్టు కోండి' అంది అంటూ ఏడుసుగొట్టు ముఖంతో చెప్పాడు.

'నే ననుకున్నంత పనే అయ్యింది. మరిప్పుడు కథ మారుత్తారా? కథానాయికను మారుత్తారా?' అని అడిగాడు నిత్యానందం

'డైరెక్టుగారూ! నేను ముందే అనుమానించాను. ఒకేళ అమె వప్పుకున్నా సెన్సారోళ్ళు అడ్డేస్తారు... పోన్లెద్దురూ, మంచే జరిగింది. నా మాటిని ఏదో సంసార పక్షమైన కథ ఎత్తుకోండి ఏ యిబ్బందీ వుండదు. అంతే గాని, ప్రధాన మంత్రనీ, ప్రెశి డెంటనీ పేరు పెట్టుకుని సిన్మాల్తీత్తే సెన్సారు కాక, నెలలకు నెలలు – సంవత్సరాలకు సంవత్సరాలు పడుతుంది రిలీజయ్యేటప్పటికి. అప్పుడు వడ్డీలెంత లాసు. పొరపాటున పిచ్చురు ఈరబెమ్మం గారి "సెన్త్ర" లాగుంటే డబ్బు లొస్తాయి. లేకుంటే ఆ పొడ్యూసర్ పని శంంకరగిరి మాన్యాలే' అన్నాడు సత్యానందం.

'మా కథ ఇచ్చేద్దాం. మాటలు కూడా ఆనందం సేత రాయించేసాను. ఎంతిస్తాడో కనుక్కోండి!' అన్నాడు ప్రొడ్యూసర్ నిత్యానందరావు.

'అది నా కథే కదండీ!'

'బాగుందండోయ్ ... మీ కథైతే మాత్రం పది వేలిచ్చి ఆనందం సేత మాటలు వ్రాయించాను. ఏభై వేలిత్తే యిచ్చేత్తాను సూడండి.'

'ఐతే ఫోన్ చేస్తానుండండి.' అని డైల్ చేసాడు. అవతల ఫోన్ ప్రొడ్యూసరే అందుకున్నాడు. విష యము అర్థమయ్యేలా అతనికి వివరించాడు విశ్వనాధం. అతగాడు సరే నన్నాడు. విశ్వనాధం ఆనందంగా ఫోన్ పెట్టేస్తూ 'అమ్మయ్య బ్రతికిం

> **కేసరి కుటీరం గృహలక్ష్మి**
> **కంకణ ప్రధానోత్సవము**
>
> 1994 వ సంవత్సరం గృహలక్ష్మి కంకణ ప్రదానం క్రింద రూ. 1,116/లు బహుమతిగా హైదరాబాదు వాస్తవ్యులు Dr. G. సుమిత్రాదేవి యివ్వడమైనది. వీరు "గృహలక్ష్మి" కంకణ గ్రహీతలైన కవయిత్రులు, వారి కావ్యాలు, 'తెనుగు మహిళ' మొదలగు పుస్తకములు రచించి యున్నారు.

చారు. కథ ఇటుదటు మర్చినా పరువు నిలబెట్టరు' అన్నాడు.

'బోయ్! డైరెక్టుగార్కి మా యిద్దరికీ కాఫీ లందుకో! అన్నాడు.

'యస్ సార్!' అంటూ వాడు మూడు కాఫీ కప్పులతో ప్రత్యక్షమయ్యాడు.

* * *

సాయంకాలం డైరెక్టరు ఏభై వేల రూపాయల చెక్కు తీసుకొచ్చి నిత్యానందరావుకు యిచ్చి వెళ్ళి పోతూ 'పదిహేను రోజులు పోగానే మన పిక్చర్ స్టార్ట్ చేద్దాం. కథ ఈ సారి నేను వ్రాయను. మన సత్యానంద గారే కథకులు!...' అంటూ కారు ఎక్కేసాడు.

సత్యానందం ఆశ్చర్యపోతూ 'బాబోయ్! ఇదేంటి ఈడు నన్ను సిన్మాకు కథ రాయమంటాడు...' అన్నాడు.

'అవును ... ఎందుకు రాయకూడదు. టూకీగా సెప్పేయ్! అది మన మాటలు రాసే ఆనంద్ వున్నాడుగా - ఆడే సూసుకుంటాడు. ఆ పదేలు మిగుల్తాయి. సూసావా, మన కథ ఈడి దాడికి అమ్మినందుకు పాతిక వేలు లాభం అలాగే ఆ పదేలూ నువ్వే తీసుకోవచ్చు!' అంటూ చుట్ట వెలి గించాడు నిత్యానందం.

*